## స్వామి వారిని దర్శించుకున్న చేర్యాల నూతన సీఐ



స్వామి వారిని దర్శించుకుంటున్న చేర్యాల నూతన సీఐ శ్రీనివాస్

**కొమురవెల్లి, జనవరి 29, ప్రభాతవార్త :** చేర్యాల సీఐగా బాధ్యతలు స్వీకరించిన నూతన సీఐ శ్రీనివాస్, సోమవారం మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శంచుకున్నారు. అనంతరం అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. ఆయన వెంట కొమురవెల్లి పోలీసు తదితరులు ఉన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ప్రభుత్వం తీరుపై అయిలయ్య మండిపాటు

**హుస్నాబాద్,జనవరి29, ప్రభాతవార్త**

హుస్నాబాద్ నియోజకవర్గంలో గతంలో జరిగిన పనులకు ఈ ప్రభుత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభోత్సవాలు చేస్తూ వినియోగంలోకి తేవడం సరైందేనని కానీ తమ గ్రామంలో ఇప్పటివరకు అసంపూర్తిగా పనులు చేయకుండా నిలిపవేసిన పనులపై హుస్నాబాద్ డివిజనల్‌లోని అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో రక్షిత మంచినీటిపథకంకు సంబంధించిన వాటర్‌ట్యాంక్‌ను నిర్మింయకుండా పైప్‌లైన్ వేయకుండా ప్రజలను అలమటించేలా చేస్తున్న ప్రభుత్వాల తీరుపై ముదిరాజ్‌సంఘం అధ్యక్షులు పెండెల అయిలయ్య ప్రశ్నించారు.ఈ పరిధిలోని రేగొండ గ్రామంలో నాలుగేళ్ళ క్రితం నిర్మించి అక్కడి నీటిని వినియోగిస్తున్న ప్రజలకోసం ఇప్పుడు ప్రారంభోత్సవం చేస్తున్నా గోవర్ధనగిరి గ్రామంలో నిర్మించకుండా వదిలివేసిన నిర్మాణంపై మంత్రిగారు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు,

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



ప్రజా వాణిలో ధరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

### సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో...

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రజా వాణిలో అందిన ధరఖాస్తులను అధికారులు వెను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రజలు అందచేసిన ధరఖాస్తులను అధికారులతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు చేసన ధరఖాస్తులపై అధికారులు స్పందించి పరిష్కరించాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో 76 ధరఖాస్తులు రాగా రెవిన్యూ శాఖకు సంబంధించి 27 ధరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 49 ధరఖాస్తులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడూ జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలు (పాఠశాలలు, కళాశాలలు), వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పిహెచ్‌సిలు,సబ్ సెంటర్‌లో అవసరమైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అవసరమైన అంగన్‌వాడి భవనాల కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితీలో ప్రభుత్వ భవనాల మరమ్మత్తులు, సీసీ రోడ్లు, అప్రోచ్ రోడ్ల మరమ్మత్తులను గురించి ప్రతిపాదనలు అందచేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో..

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అమె ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో 27 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ అర్యా, వివిధశాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ జిల్లా కలెక్టర్‌రేట్‌లో

**మెదక్ అర్బన్, జనవరి29 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, డీఆర్‌వో పద్మశ్రీలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 95 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గర్భిణీలకు కెసిఆర్, న్యూట్రిషన్ కిట్స్ అందించాం

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గర్భిణీలకు కెసిఆర్, న్యూట్రిషన్ కిట్స్ అందించామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో సోమవారం శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు మాసినక ఒత్తిడి లేకుండా ఉంటేనే బిడ్డలు మంచిగా జన్మిస్తారని తెలిపారు. రాష్టంలో 90 శాతం అపరేషన్లు అవుతున్నాయి..సాధారణ ప్రసవల దిశగా అడుగులు వేయాలన్నారు. కొందరు ప్రైవేటే వైద్యులు వ్యాపారంగా అలోచించి సీ సెక్షన్ చేస్తున్నారని తెలిపారు. మొదటి గంట తల్లి పాలు పిల్లలకు అమృతంతో సమానమన్నారు. గత ప్రభుత్వ హయంలో గర్భిణీలు పనికి వెళ్లకుండా అర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. న్యూట్రిషన్ కిట్స్, తల్లి పాలు పడని వారి పిల్లలకు తల్లిపాలు స్టోర్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా అసుపత్రుల్లో టిఫా స్కాన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తల్లి మానసికమైన ప్రశాంతత కావాలి అంటే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. రామకృష్ణ మఠం సమాజహితం కోసం ఇలాంటి కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజులరాజనర్సు, రామకృష్ణ మఠం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటకు కాండం తొలిచే పురుగు నివారణ చర్యలు తీసుకోవాలి

**-పంట పొలాలను పరిశీలించిన ఎవో నరేష్**

**కొమురవెల్లి, జనవరి 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్, పోసాన్‌పల్లి గ్రామాలలో సోమవారం మండల వ్యవసాయ అధికారి నరేష్ వరి పంట పొలాలను పరిశీలించారు. వరి పంటకు కాండం తొలిచే పురుగు(మొగి పురుగు) ఉధృతి కనబడుతుందిన రైతులు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు నాటు వేసిన 15 నుంచి 20 రోజులలోపు కార్బోఫిరాన్ 3 కేజీ గుళికలు ఎకరానికి 10 కిలలో లేదా కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 4 జీ గులికలు ఎకరానికి 8 కిలలో చల్లుకోవాలన్నారు. వారి నాట్లు వేసి నెల రోజులు దాటిన రైతులు పొలంలో పురుగు తీవ్రతనిబట్టి కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం ఎస్‌పి మందును లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. తల్లి రెక్కల పురుగు నియంత్రణ సాయంత్రం వేళలో గట్టు చివరన ఒక లైట్ ట్రాప్ లేదా ఒక చిన్నపాటి మంట పెట్టి తల్లి రెక్కల పురుగులు మంటకి అకర్శించబడి చనిపోయే విధంగా చేయాలన్నారు. దీంతో తల్లి రెక్కల పురుగులు చనిపోతాయన్నారు. పురుగు ఉధృతి తెలుసుకోవడానికి ఒక ఎకరానికి 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలన్నారు. అలాగే కలుపు(ముదురు) తీసినటువంటి రైతులు ఒక ఎకరానికి 15 కిలలో పోటాష్, 15 కిలలో యూరియా చల్లుకోవాలన్నారు.



వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి నరేష్

## గ్రామాల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం

**-జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజ రాధాకృష్ణశర్మ**

**కొండపాక, జనవరి 29, ప్రభాతవార్త**

పల్లెలె ప్రగతికి పట్టుకొమ్మలని గ్రామాలను అభివృద్ది పథంలో నడిపించిన ఘనత సర్పంచులకే దక్కుతుందని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజ రాధాక్రిష్ణశర్మ అన్నారు. సోమవారం మండల ఐకెసిలో ఎంపిపి ర్యాగల్ల సుగుణ దుర్గయ్య ఆధ్వర్యంలో సర ్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో పల్లెలు ఎప్పుడులేని విధంగా అభివృద్ధి పథంలో నడిచాయని వివరించారు. సర్పంచు పదవి గౌరవ ప్రధమైన స్థానమన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల వల్ల మహిళలకు ఎక్కువ ప్రధాన్యం లభించిందన్నారు. ప్రజల్లోకి వెళ్లి సేవ చేస్తె పదవులు వాటంతట అవే వస్తాయని పేర్కొన్నారు. హరీష్‌రావు సహాయంతో సర్పంచులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు వచ్చేల తనవంతుగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎంపిపి సుగుణ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వేలేటి రాధాక్రిష్ణ శర్మ, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ మాట్లాడారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ 8 నెలలు చెక్ పవర్ లేదని, మరో రెండు సంవత్సరాలు కరోనాతో ఇబ్బందులు పడ్డమని చేసిన పనులకు బిల్లులురాక అప్పుల్లో కూరుకుపోయామని వాపోయారు. ఈ 5 సంవత్సరాల కాలంలో ఎన్నో కష్టనష్టలకు గురైనట్లు వారు అవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉమ్మడి మండలంలోని సర్పంచులకు శాలువాలు కప్పి, మెమొంటలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవి రవీందర్, ఎంపిడిఒ రాంరెడ్డి, తహసీల్దార్‌లు మల్లిఖార్జున్‌రెడ్డి, శ్రీనివాస్, పిఆర్ఎఈ తిరుపతి రెడ్డి, ఎపిఎం శ్రీనివాస్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యాదర్శులు తదితరులు పాల్గొన్నారు.



కొండపాక ఐకెసిలో సర్పంచులను సన్మానించిన దృశ్యం

## నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయం

**-సిఫార్సు కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

**-ముఖ్యమంత్రితో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీపై మాట్లాడిన ఎమ్మెల్యే**

**-జిల్లాలోని రైతాంగానికి త్వరలోనే తీపి కబురు**

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి29 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలోని నిజాం షుగర్స్ చక్కెర కార్మాగారంను త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పునప్రారంభిచేందుకు చర్యలు చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. సోమవారం రాష్ట సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యఓతన జరిగిన నిజాం షుగర్స్ పునప్రారంభ విషయమై నియోజకవర్గ ఎమ్మెల్యేగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు కమిటీలో మెంబర్గఆ చేర్చుకుందని తెలిపారు. మెదక్ జిల్లాలో రైతాంగానికి త్వరలోనే మంచిరోజులు రానున్నాయని, ఎన్నో టనునవల చెరుకును పండించే మెదక్ జిల్లా రైంతాంగానికి ప్రత్యేక రాష్ట్రంలో ఆకలిచావులకు బీఆర్ఎస్ ప్రభుత్వం కారణమైందని ఆయన మండిపడ్డారు. ప్రత్యక్షంగా 400 మంది, పరోక్షంగా 1100 మంది ఉద్యోగులు మెదక్ మంబోజిపల్లి చెక్కర కర్మాగారంలో పనిచేశారని గుర్తు చేశారు. చక్కెర కర్మాగారంను మూసివేసిన రోజు నుండి నేటి వరకు అక్కడి ఉద్యోగులు, చెరుకు పండించే రైతులు పడుతున్న బాధుల వర్ణణాతీతం అని ఆయన తెలిపారు. త్వరలోనే మెదక్ జిల్లా రైతాంగానికి తీపి కబురు తెలియజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నిజాం షుగర్స్ పునప్రారంభ సిఫారసు కమిటీ చైర్మన్ మెంబర్ నియోజకవ్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### హర్షం వ్యక్తం చేసిన జిల్లా రైతాంగం...

నిజాం షుగర్స్ ఫ్యాక్టరీపై నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించడమే కాకుండా పునప్రారంభంపై సిఫారసు కమిటీని ఏర్పాటు చేసి అందులో కమిటీ మెంబర్‌గా ఎమ్మెల్యే ఉండటం ఇక్కడి రైతాంగానికి ఎంతో ఉపయోగకరం అని, త్వరలోనే నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ప్రభుత్వం చెప్పడంతో జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేశారు.

### కమిటీ సభ్యుడిగా మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** నిజాం షుగర్ ఫ్యాక్టరీ పున: ప్రారంభంపై సిఫార్సుల కమిటిని ఏర్పాటు చేశారు. కమిటిలో సభ్యులుగా మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఏ చంద్రశేకర్ నియమితులయ్యారు. కర్మాగారం పునం: ప్రారంభించేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీదర్‌బాబు చైర్మన్‌గా తెలంగణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటిలో సభ్యుడిగా చంద్రశేఖర్‌ను నియమిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉత్తర్వుఉ జారీ చేసింది.

## బడిలో చేరిన బడీడు పిల్లడు

**సిర్గాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:** మండలంలోని ఖాజాపూర్‌లో ఇటుక బట్టీలో బాలకార్మికుడిగా పనులు చేసుకున్న బడిఈడు విద్యార్థిని సోమవారం ఉపాధ్యాయులు బడిలో చేర్పించారు. గ్రామంలోని ఇటుక బట్టీలో బడికి దూరంగా, బడి మానేసిన ఉన్న విద్యార్థి వెంకట్‌ను ఎమ్మార్సీ సిఆర్పి శివకుమార్ గుర్తించి తల్లిదండ్రులు భూమన్నకు కౌన్సిలింగ్ చేసి చదువుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించి బాలుడిని బడిలో చేర్పించేలా ప్రోత్సాహించారు. బడికి దూరంగా ఉన్న విద్యార్థి వంకట్‌కు సిర్గాపూర్ పాఠశాలలో చేర్పించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్ పేర్కొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**-బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి**



బిజెపి నేతలకు సూచనలు చేస్తున్న బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి

**నాగల్‌గిద్ద, జనవరి 29, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి, బిజెపి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుల అభిప్రాయాలను, సూచనలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, నాయకులు రజినీకాంత్, సాయిరాం, పటనం మాణిక్యం, రాజు స్వామి, సిద్దయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం డెమోనిస్ట్రేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్




కలెక్టరేట్‌లో ఈవీఎం డెమోనిస్ట్రేషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 29, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఈవీఎం డెమోనిస్ట్రేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఈఆర్ఓ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, నమూనా పోలింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, ఏఓ పరమేష్, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలి

**-సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట బెజ్జంకి మండల బాధితుల ఆందోళన**

**సిద్దిపేట రూరల్, జనవరి 29, ప్రభాతవార్త :** దళిత బంధు కింద అర్హులైన దళితులకు మంజూరైన లబ్దిదారులకు ప్రభు త్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతూ బెజ్జంకి మండలంలోని 23 గ్రామాలకు చెందిన దళిత బంధు లబ్దిదారులు సోమవారం కలెక్టరేట్ ఎదుట అందోళన చేపట్టారు. రెండో విడత మంజూరు వచ్చిన దళిత బంధు నిధులు సాధారణ అసెంబ్లీ ఎన్నికల నియమావళి 2023 అమలులో ఉన్నందున తాత్కాలికంగా నిలిపివేసిన క్రమంలో ఎన్నికల కోడ్ ముందు 3 లక్షల రూపాయాలు కలెక్టర్ ఖాతాలోకి వచ్చాయని మిగతా రూ. 7 లక్షల కలిపి మొత్తం రూ.10 లక్షలు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలన్నారు. దళిత బంధు నిధులు మంజూరు చేసి దళితుల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు దీటి బాలనర్సు, తెలం గాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరా ములు, 150 మంది లబ్దిదారులు పాల్గొన్నారు.




కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న దృశ్యం

## బిసి హాస్టల్ విద్యార్థులకు చట్టలపై అవగాహన

**-సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ**




న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి సూరి కృష్ణ

**జహీరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బీసీ వసతి గృహం విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సూరి కృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు సాధారణ చట్టాలపై అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తమకు ఎదురైన సమస్యలను పరిష్కరించుకునేందుకు కొంత వరకు చట్టాలపై అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఫోక్సో, సమాచార హక్కు, మోటారు వాహనాల, బాలకార్మిక నిర్మూలన బాల్య వివాహాల నిరోధక, జువైనైల్ జస్టీస్ యాక్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు న్యాయమూర్తి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, బాల కార్మికులను గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని,లేదా 1098కు ఫోన్ ద్వార సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్ సాగర్, న్యాయవాదులు బ్రహ్మానందరెడ్డి, ఇబ్రహిం, మహేష్, శేఖర్, జగన్, మహేందర్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారీ లీగల్ వాలంటీర్లు, వసతి గృహం ఇంచార్జి వంశీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో ఆదివారం లష్కర్ వారానికి పెరిగిన ఆదాయం



లష్కర్ వారం సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

**కొమురవెల్లి, జనవరి 29, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి అలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో అదివారం లష్కర్ వారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారని ఈవో బాలాజీ తెలిపారు. శని, అదివారల్లో బుకింగ్, దర్శనాల టికెట్ల ద్వారా, పట్నాలు, బోనాలు, గదులు, వివిధ రకాల సేవల ద్వారా గత యేడాది 38.78,220 అదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ యేడు లష్కర్ వారానికి 51.19.546 అదాయం రాగా గత యేడాది కంటే 12,41, 326 అదాయం ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు

**బెజ్జంకి, జనవరి 29, ప్రభాతవార్త :**
తోటి మిత్రుడు అకస్మికంగా మృతి చెందడంతో మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి తమ స్నేహ బందాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన జేరిపోతుల శంకర్‌బాబు కొద్ది రోజుల క్రింత అకస్మికంగా మృతి చెందారు. మృతునికి ఇద్దరు అడపిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న తోటి మిత్రులు బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి తపాలా కార్యాలయంలో ఫిక్స్ డిపాజిట్ చేసిన రూ.50 వేల బాండ్‌ను అందజేశారు. కార్యక్రమంలో బొమ్మిడి లక్ష్మణ్, జెట్టి శ్రీనివాస్, జక్కని శ్రీనివాస్, కముతం శ్రీను, అన్నల్దాస్ మల్లేశం, బూర్గుల రాజు, వడ్డెపల్లి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి**



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి

**తొగుట, జనవరి 29, ప్రభాతవార్త :**
గీత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉందని ఎంపిపి గాంధారి లతనరేందర్‌రెడ్డి అన్నారు. తొగుటలో తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను అమె సోమవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్‌షాపులు అధికమవడంతో కల్లు గీత వృత్తి నిర్వీర్యమైందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాలల్లోని బెల్టుషాపులను పూర్తిగా తొలిగించడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నూతన సొసైటీలు టిఎఫ్‌టిల మంజూరుకై సర్కారు కృతనిశ్చయంతో ఉందన్నారు. ప్రతి 50 యేండ్లు నిండిన అర్హత కలిగిన గీతా కార్మికులకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి అల్వాల కృష్ణాగౌడ్, వైస్ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సాయికుమార్, ఎంపిడిఓ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చకుముఖి పోటీ పరీక్షల్లో విద్యార్థుల పతిభ



టైటిల్ చకుముఖి పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**సిద్దిపేట రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:**
జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో మండల స్థాయి చకుముఖి సైన్స్ సంబరాలు సోమవారం నిర్వహించిన పరీక్షలలో సిద్దిపేట పట్టణం భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్ విద్యార్థులు అర్.ఐశ్వర్య పదో తరగతి, కె.కేదారినాథ్ తొమ్మిదో తరగతి, అనన్య ఎనిమిదో తరగతి విద్యార్థులు పరీక్ష రాసి మండల స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అని న రంగాలలో రాణించాలన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను అయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథం ప్రారంభం



వైకుంఠ రథం ప్రారంభిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, జనవరి 29, ప్రభాతవార్త :**
మోతేలో కొత్తగా ఏర్పాటు చేసిన వైకుంఠ రథాన్ని సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామస్తులైన దాతలు వైకుంఠ రథం కోసం తమ వంతుగా మాదాసు నగేష్ వారి తాతయ్య జ్ఞాపకార్థం రూ.80 వేలు తన వంతుగా రూ.50 వేలు మొత్తం ఒక లక్ష 30 వేలతో వైకుంఠ రథాన్ని గ్రామస్తుల వినియోగదార్థం అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఎవరైనా చనిపోతే అంత్యక్రియల నిమిత్తం ఇబ్బంది జరగకుండా వైకుంఠ రథాన్ని అందుబాలోకి తేవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మానస రంజిత్, మండల బిఅర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోరం రాజేశ్వర్, పాలక వర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి రూ.55 వేల నగదు స్వాధీనం

**సిద్దిపేట అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త :**
సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని వెల్కటూర్ శివారులో పేకాట అడుతున్నారని వచ్చిన నమ్మదిగన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్ సిబ్బందితో కలిసి సోమవారం దాడి చేశారు. పేకాట అడుతున్న 7 గురి నుంచి రూ.55,179 నగదు, 3 మోటార్ సైకిళ్లు, 4 ఫోన్లు సా ్వధీనం చేసుకున్నారు. పేకాట అడుతున్న రాచమల్ల కనకయ్య, అలేటి కృష్ణ, నర్రదేశిరెడ్డి, లెంకల రవిలను అదుపులోకి తీసుకోగా అంజనేయులు, యాదగిరి యాదవ్, మంతూరి మహేష్‌లు పరారిలో ఉన్నట్లు తెలిపారు.

# హామీలు అమలులో కాంగ్రెస్ వైఫల్యం

**-పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటడం ఖాయం!**

**-బీఆర్ఎస్ వ్యవస్థాపక కార్యదర్శి మధుసూధనాచారి**

**జోగిపేట, జనవరి 29, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో మళ్లీ కరెంటు కష్టాలు, సాగునీటి గోస మొదలయ్యాయని, మోసపూరిత హామీలు, అబద్దపు ప్రచారాలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని టిఆర్ఎస్ వ్యవస్థాపక కార్యదర్శి మధుసూధనాచారి అన్నారు. సోమవారంనాడు అందోలు నియోజకవర్గ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం అందోలు శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుసూధనాచారి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ వారు ఇచ్చిన హామీలపై నిలదీస్తే ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రులందరికీ కొపం వస్తుందని, దీంతో వారు నోటికొచ్చినట్టల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారమే పరమావధిగా కాంగ్రెస్, బిజెపిలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేసేది కేవలం బిఆర్ఎస్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో విజయం బిఆర్ఎస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి గల కారణాలు, రాబోయే ఎన్నికల్లో గెలుపునకు అనుసరించాల్సిన వ్యూహాలపై విశ్లేశించారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఇందులో



అందోలు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ వ్యవస్థాపక కార్యదర్శి మధుసూధనాచారి

ఎంపి బి.బ.పాటిల్, జడ్పీచైర్మెన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మెన్ బాలయ్య, మాజీ కార్పోరేషన్ ఛైర్మెన్ మఠం బిక్షపతి, మాజీ డిసిసిబి డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, రైల్వేబోర్డు సభ్యులు కాశీనాథ్, బిఆర్ఎస్ నాయకులు పి.నారాయణ, రాహుల్‌కిరన్, సాయికుమార్, వీరారెడ్డి, పల్లె సంజీవయ్య, గూడెం మల్లయ్యలతోపాటు నాయకులు పాల్గొన్నారు.

## నాయిబాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



మంత్రి పొన్నంకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కొహేడ, జనవరి 29, ప్రభాతవార్త:**
నాయిబ్రాహ్మణ ఫెడరేషన్‌ను తక్షణమే నాయిబ్రాహ్మణ కార్పోరేషన్‌గా ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలతో కలుపుకుని పాలక కమిటీని నియమించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర బిసిశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అట్టడుగున ఉన్న తమ కులానికి సంబంధించిన పలు సమస్యలు పరిష్కరించాలన్నారు. దేవదాయశాఖ కింద ఉన్న దేవాస్థానాలలో పాలక వర్గం సభ్యులుగా నాయిబ్రాహ్మణులను నియమించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి జాలిగామ విద్యాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలంకల శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్వుల స్వామి, సింగిరాల శ్రీనివాస్, సతీష్, సింగిరాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మురికికాలువ పూడ్చారు..వీధిలో మురికి నీటిని తేలుస్తున్నారు

**-నాలుగుగిరికలబావి స్థలాన్ని ఆక్రమించడంతో వీధివాసులకు ఇబ్బందులు**

**-పట్టణ పదకొండవవార్డులో ప్రజల ఇక్కట్లను మున్సిపాలిటీ పట్టించుకోదా ..?**



పదకొండవవార్డులో మురికికాలువను పూడ్చి ఆ స్థలంలో హరితహారం మొక్కలు నాటిన మాజీ కౌన్సిలర్



మురికికాలును పూడ్చి హరితహారం మొక్కలను నాటిన దృశ్యం

**హుస్నాబాద్,జనవరి29,ప్రభాతవార్త**
పట్టణం అందునా మున్సిపాలిటీ కార్యాలయానికి అతి సమీపంలోని పదకొండవ వార్డులో రాజకీయాల కారణంగా అభివృద్ధికి నోచుకోకుండా మురుగునీటిలో ఇబ్బందులు పడాల్సి న ఆగత్యం సామాన్య ప్రజలకు ఎదురవుతోంది.ఈ విషయంలో మున్సిపాలిటీ అధికారులకు పలు ఫిర్యాదులు అందగా దీనిపై కమిషనర్ రాజశేఖర్ ఇటీవల విచారణ జరిపి మురికి కాలువ నిర్మాణానికి ప్రతిపాదన చేస్తూ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినప్పటికి ఇంతవరకు నిర్మాణానికి నోచుకోకపోవడంపై కాలనీవాసుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.వివరాలు ఇలా ఉన్నాయి.హుస్నాబాద్ పట్టణంలోని పదకొండవార్డులో మాజీ బిఆర్ఎస్ కౌన్సిలర్ పచ్చిమట్ల ప్రతిభ తనకు అప్పటి మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ తనకు దగ్గరివాడని చెప్పుకుంటూ వారి వీధిలోని అసలు మురికికాలువను మాయం చేసేలా మట్టితో కాలువను పూడ్చి ఆ స్థలంలో హరితహారం మొక్కలను నాటిన అతి తెలివైన పనితో మురికి కాలువను నిర్మించకుండా పనులకు అడ్డుపడుతోందని ఆరోపణల మేరకు గత కొద్ది రోజుల క్రితం మున్సిపాలిటీ కమిషనర్ సైతం విచారణ చేపట్టి మురికికాలువ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం.ఇదిలా ఉండగా ప్రతిభారాణి తన ఇంటి ముందు ఉన్న మురికికాలువను పూడ్చి తమ ఎదురుగా ఉన్న మాజీ కాంగ్రెస్ నాయకులు దివంగతులైన రాచకట్ల మైసరాజు అతని భార్య విశ్రాంత ఉద్యోగిని దివంగత లక్ష్మి కుటుంబం అష్టకష్టాలు పడాల్సి న ఆగత్యం ఏర్పడుతోంది.ఈ విషయంపై మున్సిపాలిటీ అధికారులు ఈ కాలనీ వాసుల్లో సమన్వయం కుదిర్చి మురికికాలువ నిర్మాణం జరిపి వారి ఇక్కట్లరను తొలగించాల్సి న అసవరం ఉందని పలువురు విజ్ఞప్తి చేసుకుంటున్నారు.ఇక ఈ కాలనీ పక్కనేగల వీధిలో ఇదే వార్డులో సైతం మరో సమస్య ఉందని అక్కడి వారు తమ గోడు వెళ్ళబోసుకుటంఉన్నారు.నాలుగుగిరికల బావి స్థలంలో బావినిపూడ్చిన సమయంలో అక్కడ రైతుబజార్‌ను ఏర్పాటు చేసేందుకు మున్సిపాలిటీ ప్రతిపాదించి నిధులు కూడా విడుదల చేయించడం జరిగింది.ఈ స్థలంలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు కముటం రవిందర్ అనే అతను ఈ స్థలంలోకొంత స్థలాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకుని అక్కడ ఇంటి నిర్మాణం చేయిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఈ విషయంలో స్థలంలో కొంతమేరకు అన్యాక్రాంతం అవుతున్న విషయం నిజమేనని ఒప్పుకున్నారు.ఈ విషయాలపై సమగ్ర విచారణ చేపట్టి సామాన్యులకు ఇక్కట్లు పడకుండా న్యాయం జరిగి అభివృద్ధి జరిగేలా చూడాల్సి న బాధ్యత పాలకుపై ఉందని అంటున్నారు.ఈ విషయంపై మున్సిపాలిటీ ఏమీ పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న విషయంపై కాలనీవాసులు మండిపడుతున్నారు.

## విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం : ఎస్పీ బాలస్వామి

**పెద్దశంకరంపేట, జనవరి29 ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు విద్యాభివృద్ధిలో తోడ్పాటును అందించడం దిశగా క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ కృషి చేయడం అభినందనీయమని మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు. సోమవారం స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో మంగుళూరు హైవేస్, పెద్దశంకరంపేట ప్రాజెక్టులు సంయుక్తంగా క్యూబ్ రూట్స్ ఫౌండేషన్‌న ఆధ్వర్యంలో గత సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బాలస్వామి పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాజెక్టుల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంపిక చేసిన పదవ తరగతి మెరిట్ విద్యార్థులు 54 మందికి ఒక్కొక్కరికీ 10 వేల రూపాయల చొప్పున మొత్తం 5 లక్షల 40 వేల రూపాయలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు విద్యార్థులే పునాది అని అన్నారు. నవ సమాజ నిర్మాణానికి విద్య ఎంతగానో దోహపడుతుందని అన్నారు. అదేవిధంగా మారుమూల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై కూడా దృష్టి పెట్టాలని ఈ ఫౌండేషన్‌కు సూచించారు. ఈ క్రమంలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలల రూపురేఖలు మార్చే విధంగా కృషి చేయాలన్నారు. సామాజిక సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం సీఎస్ఆర్



విద్యార్థులకు ఉపకార వేతనంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న జిల్లా ఎస్పీ బాలస్వామి

ఫౌండేషన్‌లో భాగంగా స్కిల్ డివెలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద కంప్యూటర్ కోర్సు పూర్తి చేసిన పలువురికి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, అల్లాదుర్గం సీఐ జార్జ్, సీఆర్ఎస్ హెడ్ అనూజ్, బాధ్యులు సయ్యద్ అహమ్మద్ షేక్, రెహమాన్ ఖాన్, ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్‌రెడ్డి, ఐఎంఎస్ మేనేజర్ ఖాజామొయినోద్దీన్, శంకరంపేట, అల్లాదుర్గం ఎస్ఐలు బాలరాజు, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఐలుగా బాధ్యతలు స్వీకరణ



సీపీ డా॥అనురాధను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందిస్తున్న టూ టౌన్ సీఐ

**సిద్దిపేట రూరల్/తొగుట, జనవరి 29, ప్రభాతవార్త :** జిల్లాలోని వివిధ స్టేషన్లకు బదిలీపై వచ్చిన నూతన సీఐలు సోమవారం అయా పోలీసు స్టేషన్లలో బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట త్రీ టౌన్ సీఐగా సి.హెచ్. విద్యాసాగర్, తొగుట సీఐగా ఎస్.కె.లతీఫ్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే రూరల్ సీఐగా ఎం.శీను. టూ టౌన్ సీఐగా బి.ఉపేందర్‌లు బాధ్యతలు స్వీరించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన సీఐలు సీపీ కార్యాలయంలో సీపీ డా॥అనురాధను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా సీఐలుగా బాధ్యతలు స్వీకరించిన వారిని సీపీ డా॥అనురాధ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు.

## విశ్వజన కళామండలి జిల్లా కమిటీ ఎన్నిక

**గజ్వేల్ టౌన్, జనవరి 29 (ప్రభాతవార్త):**
సిద్దిపేట జిల్లా విశ్వజన కళామండలి నూతన కమిటీని సోమవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.మాస్టర్‌జీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా తుడుం ప్రకాష్, కో-కన్వీనర్‌గా బచ్చలి ప్రసాద్‌కుమార్, కల్చరల్ కన్వీనర్‌గా తుడుం స్వామి, సలహా మండలి కన్వీనర్‌గా తుమ్మ శ్రీనివాస్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో విశ్వజన కళామండలి జాతీయ ఉపాధ్యక్షురాలు శాంతాకుమారి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నరసింహరాజు, జాతీయ సెక్రటరీ మాచపురం బాల్‌నర్సయ్య, గజ్వేల్ అంబేద్కర్ సీనియర్ నాయకుడు మన్నె కృష్ణ, ఎమ్మార్పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు మైస రాములు, నాయకులు కిషన్, డప్పు లక్ష్మినర్సయ్య, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.



విశ్వజన కళామండలి జిల్లా కమిటీతో జాతీయ అధ్యక్షులు మాస్టర్‌జీ

## మల్లారం శ్రీ వెంకటరామాంజనేయ స్టోన్ క్రషర్‌లో డిజిపిఎస్ సర్వే



డిజిపిఎస్ సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, జనవరి 29, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మల్లారం గ్రామ శివారులోని శ్రీ వెంకట రమాంజనేయ స్టోన్ క్రషర్ నిర్మాణ పనులకు మైనింగ్ శాఖ అధ్వర్యంలో సోమవారం సర్వే పనులు నిర్వహించారు. సందర్భంగా మైనింగ్‌శాఖ ఎడిఎం రాఘవరెడ్డి మాట్లాడుతూ మూతపడిన క్రషర్ తిరిగి ప్రారంభించడం కోసం మైనింగ్‌శాఖ డీజీపీ సర్వే పనులు చేసినట్లు తెలిపారు. కిషోర్ సరిహద్దుల సర్వే చేసిన రిపోర్టులను మైనింగ్‌శాఖ ఉన్నత అధికారులకు పంచించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పనులు చేపట్టడం తదితర అంశాలపై చర్యలు తీసుకుంటమన్నారు.

## చెరువు కాలువను కబ్జా చేసిన రియల్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి

**బెజ్జంకి, జనవరి 29, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో శివారులో సర్వే నం:237ఎ, 489/1/1, 489/2,482లో గల చెరువు కాలువ భూమిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణం చేపట్టి కాలువ భూమిని కబ్జా చేసిన సదరు రియల్టర్‌పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాయలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గల పెద్ద చెరువు తూము నుంచి విడుదల చేసే నీరు కాలువ మార్గం గుండా దేవక్కపల్లి గ్రామం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర పొలాలకు నీరు అందిస్తుందని తోటపల్లి గ్రామ శివారులో చేపట్టిన అక్రమ వెంచర్ నిర్మాణదారుడు కాలువను 300 మీటర్ల మేర కబ్జా చేసి రోడ్డును నిర్మించారని గతంలో మండల అధికారులకు తెలియజేసిన ఎన్నికల సమయం అవడంతో అధికారులు ఎవరూ అందుబాటులో లేక నామామాత్రంగానే చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామంలో చేపట్టిన అక్రమ వెంచర్ నిర్మాణంపై విచారణ చేపట్టి కబ్జాకు గురైన కాలువ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా చేర్యాల తిరుపతి

**-జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇసంపల్లి తిరుపతి**



తిరుపతికి నియామక పత్రం అందిస్తున్న అయిలేష్‌యాదవ్

**హుస్నాబాద్(కోహెడ),జనవరి29,ప్రభాతవార్త**
బిసి సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులుగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన చేర్యాల తిరుపతితో పాటు జిల్లా ప్రధానకార్యదర్శిగా అదే గ్రామానికి చెందిన ఇసంపల్లి తిరుపతిలను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్‌కృష్ణయ్య,జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేష్‌యాదవ్‌లు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నేపథ్యంలో హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో వారికి ఐలేష్‌యాదవ్ నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నూతన ప్రధానకార్యదర్శి,ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో వారికి అప్పగించిన బాద్యతను సక్రమంగా నిర్వహిస్తామని తమకు జిల్లా స్థాయిలో అవకాశం కల్పించిన జాతీయ,రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో బిసిలను సంఘటిత పరచి చట్ట సభల్లో రిజర్వేషన్‌ల కోసం ఉద్యమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు అనంతోజు నరసింహాచారి,నాగుల శ్రీనివాస్,దరిపెల్లి రాజు,రత్నయ్య,రాష్ట్ర నాయకులు నారోజు రత్నయ్యచారి,సముద్రాల పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ప్రారంభమైన శ్రీరామ చిత్ర పటాల వితరణ

**హుస్నాబాద్,జనవరి29,ప్రభాతవార్త**
అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట పూర్తయిన సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ ప్రతీ కుటుంబానికి రాముని చిత్రపటాలు అందించాలని సంకల్పించిన నేపథ్యంలో సోమవారం హుస్నాబాద్‌లో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా పట్టణంలోని 6వవార్డులో మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతీ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా శ్రీరాముని విశిష్టతను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల,జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి,గుజ్జ శ్రీనివాస్,జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్,నాయకులు మహేందర్,వేణుగోపాల్‌రావు, అక్కన్నపేట మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి,తోట స్వరూప,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్,రాంప్రసాద్,మహేష్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే బాలుడి మృతి

**-బాలుడి కుటుంబానికి 10లక్షల నష్ట పరిహారం అందిచాలి**

**-బిసి సంక్షేమ సంఘం నాయకులు రవిందర్‌గౌడ్**



బాలుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్,జనవరి29,ప్రభాతవార్త**
హుస్నాబాద్ డిపో వెనకాల కాలనీలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సయ్యద్ సాదిక్ సమీర్(6) అనే బాలుడు మరణించాడని బిసి సంక్షేమ సంఘం నాయకులు పచ్చిమట్ల రవిందర్‌గౌడ్,బిఎస్‌పి నాయకులు ఎనగందుల శంకర్‌లు ఆరోపించారు.ఆదివారం రోజున విద్యుత్‌షాక్‌కు గురై మరణించిన బాలుని కుటుంబ సభ్యులను సోమవారం రోజున పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు,స్థానిక కౌన్సిలర్ పట్టించుకోకపోవడం వల్లనే నేడు ఒక నిండు ప్రాణం బలైందన్నారు.వెంటనే వారి కుటుంబానికి ప్రభుత్వం 10లక్షల నష్టపరిహారం అందించడంతో పాటు అక్కడి నుండి వైర్లను తొలగించాలని విధుల్లో నిర్లక్ష్యం వహించి ఇంటికి అనుమతి ఇచ్చిన టౌన్ ప్లానింగ్ ఆఫీఆసర్‌తో పాటు విద్యుత్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బాదితుల పక్షాన ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల రాజు,శరత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల పని వేళలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**-డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్**

**కొండపాక, జనవరి 29, ప్రభాతవార్త :** కొండపాకలోని జూనియర్ కళాశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం వార్త దిన పత్రికలో బస్సు సౌకర్యంలేక కళాశాల మానేస్తున్న విద్యార్థులు అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లోని నిరుపేదలకు చదువును దూరం చేయకుండా కొండపాక జూనియర్ కళాశాలకు చుట్టు ప్రక్కల గ్రామాల విద్యార్థుకు బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు. సిద్దిపేట నుండి కుకునూరుపల్లి వరకు కళాశాల పని వేళలకు అనుగుణంగా ఆర్డీనరీ బస్సులను నడపి కళాశాల మూతపడకుండా చూడాలని కోరారు.



వరసిద్ధి వినాయకుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

## వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, జనవరి 29, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోని స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయకుడి ఆలయాన్ని సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు దర్శించుకున్నారు. సోమవారం ఆలయంలో ఆలయ 224వ జయంతోత్సవాలను వేద మంత్రాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో హోమాలు, పూర్ణిహుతి, మహామంగళ హారతి పూజాలను పురోహితులు పునీత్ దీక్షిత్, అనంత్‌శర్మ, నీలేష్‌జ్యోషి, రావి కుల్‌కర్ణి, సురేష్ కుల్‌కర్ణి వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ఉత్సవాలను జరుపుకున్నారు. ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటి బాధ్యులు మాతంశెట్టి రాజ్‌కుమార్, యంఆర్ ప్రవీణ్‌కుమార్, తిరుమల బక్కారెడ్డి, మిథున్‌రాజ్, పవన్, ఈరన్న, సబ్బురాజు, శ్రీధర్ మహారాజ్, సతీస్ శ్రీశైలం పాల్గొన్నారు.

## సర్పంచులకు ఘనంగా సన్మానం



సర్పంచులను సన్మానించిన ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి, ఎంపీటీసీలు

**చిన్నశంకరంపేట, జనవరి 29,ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేది నాటికి మండల సర్పంచుల పదవి కాలం పూర్తి అవుతుండగా సోమవారం చిన్న శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి, ఎంపీటీసీలు మండల సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ సర్పంచులు ఈ 5 సంవత్సరాలు గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. గ్రామ ప్రజలకు అండగా ఉండి వారి కృషితోనే అనేక సమస్యలన పరిష్కరించుకొని, అభివృద్ధి పనులను చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం గౌడ్,తహసీల్దార్ మన్నన్, ఎంపీడీవో ప్రవీణ్, సర్పంచులు కుంట నాగలక్ష్మీ, శ్రీలత, మీన,మంగాదేవి, బాలమణి, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతిగౌడ్, సిద్దిరాంరెడ్డి, పూలపల్లి యాదగిరి యాదవ్, నర్సమ్మ, నీరజ, నర్సయ్య, మంచాల లక్ష్మణ్, చిట్కుల లక్ష్మీ, జంకుబాయి, లక్ష్మీ, సాయిలు, శారద, లంబాడి రమేష్, గోపాల్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్,చిలుకా అనురాధ, జయమ్మ, విజయలక్ష్మీ, సుంకరి రాధిక, సక్కుబాయి, కో-ఆప్షన్ సభ్యుడు ఫరిధ్, అధికారులుఎంపీవో గిరిధర్‌రెడ్డి, ఏపివో వెంకటసాయి గౌడ్, ఏవో లక్ష్మీ ప్రవీణ్, పీఆర్ఏఈ విజయ్ కుమార్, ఏపిఎం లక్ష్మీనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి నిఖిలా, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శివకుమారి, ఇరిగేషన్ ఏఈ ప్రదిప్‌రెడ్డి, హెల్త్ కమ్యూనిటీ అధికారి యాదగిరిరావులు ఉన్నారు.

## జిన్నారం మండల సర్పంచులకు సన్మానం



సర్పంచులను సన్మానిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 29,ప్రభాతవార్త:** జిన్నారం మండల పరిధిలోని గ్రామాల్లో 5 సంవత్సరాలుగా విజయవంతంగా పదవిని పూర్తి చేసిన సర్పంచులకు ఎంపీపీ రవీందర్‌గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలంలో ఆహర్నిశలు కష్టపడుతూ గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచులు సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే పదవులు లేకున్నా ప్రజల్లో మమేకమై సేవలను అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంపీవో సంతోష్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నార.

## వైభవంగా శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి జాతర



మల్లిఖార్జున స్వామికి పూజలు చేస్తున్న సుధా శ్రీనివాస్‌గౌడ్

**పటాన్‌చెరు, జనవరి 29,ప్రభాతవార్త:** పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామంలో శ్రీభ్రమరాంబ మల్లిఖార్జునస్వామి జాతర వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్‌పూర్ 15 వార్డు కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ హజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మల్లన్న స్వామి దీవేనలతో ప్రజలందరి పైన ఉండాలని కోరుకున్నా అని తెలిపారు.

## పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపాలి

**చిన్నశంకరంపేట, జనవరి 29, ప్రభాతవార్త:** మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు తల్లితండ్రులు పంపించాలని చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కార్యకర్త నాగరాణీ తెలిపారు. సోమవారం పిల్లల తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటు చేశాఉ. ఇప్పటి వరకు అంగన్‌వాడీకి వచ్చిన పిల్లలు ఎలా, ఎం నేర్చుకున్నారో వారి ప్రతిభ గురించి వారికి వివరించారు. క్రమం తప్పకుండా పిల్లలను పంపించాలని, వారికి ఆటలు, చదువులు నేర్పిస్తామని వివరించారు.



తల్లితండ్రులతో మాట్లాడుతున్న నాగరాణి

# అప్పులు చేసి పనులు చేశాం

### బిల్లులు రాకముందే పదవి నుండి దిగిపోతున్నాం.. మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచుల ఆవేదన




మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి

**చిన్నశంకరంపేట, జనవరి 29,ప్రభాతవార్త:** అప్పులుచేసి గ్రామాలలో అభివృద్ధి పనులు చేశామని, వాటికి బిల్లులు రాకముందే పదవి నుండి దిగిపోతున్నామని మండల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉచిత బస్సును కొర్విపల్లి గ్రామంలో ఆపడటంలేదని, అలాంటప్పుడు ఉచిత బస్సులను నడపటం ఎందుకని ఎంపీటీసీ జయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సును ప్రతి గ్రామంలో ఆపేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి సూచించారు. పదవి కాలంలో పేరు కోసమే పాటుపడ్డామని, డబ్బుల కోసం కాదని, ఎమ్మెల్యే రోహిత్‌రావు అందరిని దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేసేలా కృషి చేయాలని వారు కోరారు. పలు గ్రామాలలో అభివృద్ధి పనులు పూర్తి అయినప్పటికి వాటిని ప్రారంభించడానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు రావడం లేదని, రుద్రారం సర్పంచి లక్ష్మణ్, ఖాజాపూర్ ఎంపీటీసీ బాచుపల్లి యాదగిరిలు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు, రాజకీయాలు కేవలం ఎన్నికల వరకు మాత్రమే అని, అనంతరం అందరిని కలుపుకుపోయి సమానంగా చూడాలని, సర్పంచులను పట్టించుకోక పోవడం సరికాదని సర్పంచి లక్ష్మణ్ కన్నీటి పర్యంతమయ్యారు. వివిధ శాఖ అధికారులు వారు చేపట్టబోయే పనులు గురించి వివరించారు. ఫిబ్రవరి 1వ తేదీనాటికి సర్పంచులు పదవీ కాలం ముగుస్తుందని ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు. సమావేశానికి అబ్కారి, అటవీ శాఖ అధికారులు గైర్హాజరు కావడంతో వారికి నోటీసులను అందిస్తామని ఆయన వివరించారు. ఈ నెల 31న ఎంపీడివో కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు హజరు కావాలని ఏపీవో వెంకటసాయి గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం గౌడ్,ఎంపీడీవో ప్రవీణ్, తహసీల్దార్ మన్నన్, సర్పంచులు కుంట నాగలక్ష్మీ, శ్రీలత, మీన, మంగాదేవి, బాలమణి, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతిగౌడ్, సిద్దిరాంరెడ్డి, పూలపల్లి యాదగిరియాదవ్, నర్సమ్మ, నీరజ, నర్సయ్య, మంచాల లక్ష్మణ్, చిట్కుల లక్ష్మీ, జంకుబాయి, లక్ష్మీ, సాయిలు,శారద, లంబాడి రమేష్, గోపాల్, ఎంపిటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, చిలుకా అనురాధ, జయమ్మ, విజయలక్ష్మీ, సుంకరి రాధిక, సక్కుబాయి, కో-ఆప్షన్ సభ్యుడు ఫరిధ్, అధికారులు ఎంపీవో గిరిధర్‌రెడ్డి, ఏపివో వెంకటసాయి గౌడ్, ఏవో లక్ష్మీప్రవీణ్, పీఆర్ఏఈ విజయ్ కుమార్, ఏపిఎం లక్ష్మీనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి నిఖిలా, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శివకుమారి, ఇరిగేషన్ ఏఈ ప్రదిప్‌రెడ్డి, హెల్త్ కమ్యూనిటీ అధికారి యాదగిరిరావు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా అశోక్‌గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక




అశోక్‌గౌడ్‌కు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న అధికారులు

**నర్సాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా తూప్రాన్ ఆర్డీవో జయచంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో 9 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్‌తోపాటు ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి సమక్షంలో అశోక్‌గౌడ్‌కు పోటీ ఎవరూ లేనందున ప్రత్యేకాధికారి ఆదేశాలతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగిన బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన మురళీయాదవ్ బిజెపి పార్టీలో చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. మురళీయాదవ్ బిజెపిలో చేరిన నేపథ్యంలో ఆయనపై బిఆర్ఎస్ 9 మంది కౌన్సిలర్ లు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇవ్వడం జరిగింది. దీంతో తనకు సరైన కోరం లేనందున మురళీయాదవ్ మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు అధికారులు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్న ఎండి నహిమొద్దీన్‌కు మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు సోమవారం నర్సాపూర్‌నకు రెగ్యులర్ మున్సిపల్ చైర్మన్ పదవీ కోసం మున్సిఫల్ ఇంచార్జ్ చైర్మన్‌గా ఉన్న నహిమొద్దీన్, బిఆర్ఎస్ పార్టీ కోసంఅహర్నిషలు కృషి చేస్తున్న అశోక్‌గౌడ్ లు పోటీ పడ్డారు. ఈ క్రమంలో మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి లు సమావేశమై నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా అశోక్‌గౌడ్ పేరును ప్రకటించారు. ఈ మేరకు ఇంచార్జీ చైర్మన్ నహిమొద్దీన్ మినహా మిగతా బిఆర్ఎస్ కు చెందిన 8 మంది కౌన్సిలర్‌లను క్యాంపునకు తరిలించారు. మున్సిపల్ చైర్మన్ పదవిని ఆశించిన నహిమొద్దీన్‌ను ఎమ్మెల్యే సునీతారెడ్డి నచ్చజెప్పి ఎట్టకెళకు సోమవారం నాడు జరిగె మున్సిపల్ ఎన్నిక జరిగే మున్సిపల్ కార్యాలయానికి నహిమొద్దీన్‌తో కలిసి 9 మంది కౌన్సిలర్ లను తీసుకువచ్చారు. ఉదయం 11 గంటలకు సభ్యులను నేరుగా క్యాంపు నుండి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు .ఈ కౌన్సిలర్ సభ్యులతోపాటు ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డిలు ఎక్స్ అఫిషియో సభ్యులు ముగ్గురి తో పాటు 9 మంది కౌన్సిలర్ లు మొత్తం కలిపి 12 మంది సభ్యులుండగా కోరం ఉన్నందున మరియు ఇతరులు ఎవ్వరు ప్రతిపాదించక పోవడంతో ఎవ్వరు పోటీలో లేనందున మున్సిపల్ పరిధిలోని 1 వార్డు కౌన్సిలర్ దుర్గప్పగారి అశోక్ గౌడ్‌ను నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ మేరకు దుర్గప్పగారి అశోక్‌గౌడ్‌ను అభిమానులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

**అశోక్‌గౌడ్‌కు అబినందన వెల్లువ**

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన దుర్గప్పగారి అశోక్‌గౌడ్‌ను పలువురు అబినందనలు కురిపించారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, అశోక్‌గౌడ్‌ను అబినందించారు. అంతేగాక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్సూర్, చంద్రాగౌడ్, బోగ శేఖర్, పంబల్ల బిక్షపతి, నాగేశ్, కృపాచారి, ఆంజనేయలుగౌడ్ శాలూవాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

### నూతనంగా ఎన్నికైన నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని నూతనంగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన అశోక్‌గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా నర్సాపూర్ అభివృద్ధిలో వెనకబడిపోయిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 40 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఇందులో కనీసం 15కోట్ల అభివృద్ధి పనులు జరగలేదన్నారు. నర్సాపూర్‌లో క్రీడా మైదానం లేదని, అలాగే పలు భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలి పోయాయని తెలిపారు. తన పదవీకాలంలో ఈ పనులన్ని పూర్తిచేసి నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ మేరకు తనను నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా నియమించేందుక కృషి చేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డికి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి వెంకట్రామ్‌రెడ్డి, ముఖ్యంగా అందరి కౌన్సిలర్ లు పట్టణ ప్రజలకుఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిదంగా నర్సాపూర్‌మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఈ సందర్భంగా ఆయన శాలూవాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మనన చంద్రాగౌడ్, మండల బిఆర్ఎసనఅధ్యక్షుల బోగ శేఖర్,పంబళ్ళ బిక్షపతి, నాగేశ్,కృపాచారి,ఆంజనేయులుగౌడ్,పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ జీవితంలో బదిలీలు సాధారణమే

### సిఐ షేక్‌లాల్ మదార్

**నర్సాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:** ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమేనని సిఐ షేక్‌లాల్ మదార్ అన్నారు. నర్సాపూర్ నుండి బదిలీ అయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఉద్యోగ జీవితంలో బదిలీలు సాధారణమే అయినప్పటికి నర్సాపూర్‌లో అందించిన సేవలకు యువత ప్రజల నుండి అందిన సహకారం తన జీవితంలో గుర్తుండి పోయేలా ఉందన్నారు. ఈ సందర్భంగ ఆయన అందిరిక కృతజ్ఞతలు తెలిపారు. యువత ప్రజలు అందించిన సహకారం భవిష్యత్తులో అందించాలని సిఐ షేక్‌లాల్ మధార్ కోరారు. నర్సాపూర్‌లో గత రెండు సంవత్సరాలుగా సిఐ గా విధుల నిర్వహించిన షేక్ లాల్ మధార్ ప్రజల గుండెల్లో నిలిచిపోయి మంచి పరును తెచ్చుకున్నారు. ఇప్పటి వరకు నర్సాపూర్‌సిఐగా కొనసాగిన షేక్ లాల్ మధార్ బదిలీ కాగా ఆయన స్థానంలోగజ్వేల్ నుండి కొత్తగా నర్సాపూర్ సిఐగా రంగకృష్ణ బాధ్యత లు చేపట్టనున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జనవరి 29 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన తుప్పతి ఐలయ్య అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయనతో పాటు చెక్కలి రాములు, బొమ్మ యాదగిరి, కొమురయ్య, స్వామి, మల్లయ్య తదితరులు ఉన్నారు.

# బిజెపి కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిద్దాం

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం




మాట్లాడుతున్న బీరం మల్లేశం

**పటాన్‌చెరు,జనవరి 29,ప్రభాతవార్త:** బిజెపి కార్పొరేట్ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై పెద్దఎత్తున ఆందోళన నిర్వహించాలని సిఐటియూ జిల్లా అధ్యక్షుడు బి.మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని శ్రామికభవనల్‌లో జరిగిన సిఐటియూ అనుబంధ యూనియన్ల విస్తృత స్థాయి సమావేశంలో మల్లేశం మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిందని, అయినా రైతాంగా, కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. భారత్ వెలిగిపోతుందని, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి ఒరగబెట్ట లేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామి ఇచ్చారని నేడు ఉద్యోగ కల్పన పడిపోయిందని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయని ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలితో భారత్ 111వ స్థానంలో ఉందని ఆరోపించారు. మానవ అభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలోఉందని ఇలా అనేక విభాగాల్లో భారతదేశం వెనుకబడి పోవడానికి కారణం మోడి ప్రభుత్వం విధానాలే అని విమర్శించారు. 2019 నుండి 2022 మధ్య కాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పోరేటర్ల వాస్తవ ఆదాయం 30శాతం వృద్ధి చెందగా పేదల వాస్తవ ఆదాయం 11శాతానికి పడిపోయిందన్నారు. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హాయాంలోనే ధరలు కనివిని ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయన్నారు. పెట్రోల్ ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందన్నారు. ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కుటుంబాలు పెరుగుతున్నాయన్నారు. స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంకు ఖాతాల్లో 15లక్షల రుపాయలు డిపాజిట్ చేస్తామని మాటను మర్చిపోయారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ల పరం చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలు తెగనమ్ముతున్నదని మండిపడ్డారు. నేషనల్ మూనిటైజేషన్ పైపుల పేరుతో, మౌళిక వసతులను లీజు పేరుతో ప్రవేటికరిస్తున్నాదన్నారు. అదే విధంగా అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని ఆరోపించారు. కనీస వేతనాలు నిర్ణయించే విదానానికి స్వస్తి పలుకుతున్నదని, సమ్మె హక్కును కాలరాస్తుందని, పీఎఫ్, ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందని, తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెచ్చేందుకు కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాల్లో పెంచి మరింత శ్రమ దోపిడికి గురిచేస్తుందన్నారు. కనీస వేతనం 26000 వేలు ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం కోట్లాది మంది కార్మికులను నట్టెల ముంచుతుందన్నారు. కనీస పెన్షన్ 10వేలు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న దానిమిద సమాదానం చెప్పట్లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఎనిమిదవ కమిషన్‌ను నియమించకుండా బిజెపి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని అందులో పొందు పరిచిన లౌకిక వాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్యస్థాన ఎజెండాను ముందుకు తిసుకెళ్తుందన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల,పేదరికి ఆకలి మొదలైన అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి అనేక కుయుక్తులను బిజెపి చేస్తుందన్నారు. వ్యతిరేకంగా కార్మికుల హక్కులను రక్షించుకోవడం కోసం బిజెపి విదానాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తిసుకెళ్లాలని ఆయన అన్నారు. అందుకోసమే ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా రైతు సంఘాలు వివిధ ప్రభుత్వ ఫేడరేషన్‌లు కార్మిక సంఘాలు అన్ని కలిసి పెద్ద ఎత్తున సమ్మె చేస్తున్నందున కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు పాండు రంగారెడ్డి, నరసింహారెడ్డి, కార్మిక నాయకులు శ్రీధర్, విరారావు,రామ్‌రెడ్డి, రోషన్ అలీ, వెంకటేష్, శ్రీధర్, భాస్కర్‌రెడ్డి, రామక్రిష్ణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో సాదాసీదాగా మండల సభ

**నర్సాపూర్,జనవరి 29, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్ అధ్యక్షతనలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జడ్‌పిసిసి బాబ్యనాయక్, ఎంపిడివో మార్టిన్ లూథర్, ఎంపిటిసీలు సర్పంచ్‌లు తదితరులు పాల్గొనగా వివిద ప్రభుత్వ శాఖ ల అధికారులు పాల్గొని వారివారి శాఖల అనుగునంగా చేస్తున్న సేవలను వారు తెలియజేశారు. ఈ సందర్భంగా కాజీ పెట ఎంపిటీసీ ఆంజనేయలుగౌడ్ మాట్లాడుతూ నేటితో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచలకు పదవీవిరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరు పార్టీల కతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం ముందుకు నడవాలన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న సర్పంచ్‌లకు చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల్లో ఉన్నారని అన్నారు. ఈ ఐసందర్భంగా ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్,డ్పిటిసీ బాబ్యనాయక్ అధ్వర్యంలో పదవీవిరమణ పొందుతున్న మండలంలోని సర్పంచ్‌లందరికి శాలూవాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్, ఎంపిటిసీలు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్‌గుప్త, ఎంపిడివో మార్టిన్ లూధర్, మండల స్థాయి అదికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లిలో బసవ డైరీ ఆవిష్కరణ

**మునిపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మహాత్మా విశ్వగురు బసవేశ్వర్ డైరీని ఆవిష్కరించారు. మహాత్మా బసవేశ్వరుడు సమాజ ఉద్దరణకు చేసిన సేవలను ఈ సందర్భంగా లింగాయత్ సమాజ్ బాద్యులు వివరించారు. ఈ సందర్భంగా మునిపల్లి గ్రామ సరపంచ్ వీరశైవ లింగాయత్ సమాజ్ నాయకులు రమేష్‌ను సంఘం బాద్యులు ఘనంగా సన్మానించారు. కార్యమంలో వీరశైవ లింగాయత్‌లు పాల్గొన్నారు.

## ఆధునిక ప్రపంచంలో ఆంగ్ల భాషకు ప్రాముఖ్యత : ఎంఇవో



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఈఓ

**మర్కుక్, జనవరి 29 (ప్రభాతవార్త):** ఆధునిక ప్రపంచంలో ఆంగ్ల భాషకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, విద్యార్థి దశలోనే ఆంగ్ల భాష నేర్చుకుంటే భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్పెల్లింగ్, డ్రామా కాంపిటీషన్స్ పోటీలను నిర్వహించగా మండల పరిధిలోని నాలుగు ఉన్నత పాఠశాలల, ఒక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ స్పెల్లింగ్ పోటీల్లో మర్కుక్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని శ్రీజ ప్రథమ బహుమతి గెలుచుకోగా పాములపర్తి ఉన్నత పాఠశాల విద్యార్థి నాగచైతన్యరెడ్డి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. డ్రామా కాంపిటీషన్స్ పోటీల్లో ప్రథమ బహుమతి మర్కుక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీజ, శాలిని, హర్షణ్, వెంకటేష్‌లు, ద్వితీయ బహుమతి యుపిఎస్ అంగడికిష్టాపూర్ విద్యార్థినులు గెలుచుకున్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి సర్టిఫికెట్‌లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు భూజాత, ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం.రమణారావు, శ్రీనివాస్, యాదిరెడ్డి, రమాకాంత్‌రావు, రామకృష్ణారెడ్డి, నరహరిప్రసాద్, వందన, విద్యాధర్ రెడ్డి, కృష్ణ, భ్రమరాంబ, నాగేశ్వర్‌రావు, సంతోష, రజిని, పీఈటీ రజని, మునీర్, సిఆర్‌పిలు లచ్చిరాంనాయక్, అంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మోడల్ స్కూల్‌కు ప్రథమ స్థానం




చెకుముకి పోటీల్లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందించిన దృశ్యం

**కొండపాక, జనవరి 29, ప్రభాతవార్త :** కొండపాక బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను సోమవారం కాంప్లెక్స్ హెచ్‌ఎం సంద్రాల శ్రీనివాస్, చెకుముకి మండల ప్రధాన కార్యదర్శి శోబరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో కొండపాక మోడల్ స్కూల్ విధ్యార్థులు ప్రథమ స్థానంలో, ఖమ్మంపల్లి జడ్పీహెచ్‌ఎస్ రెండవ స్థానంలో, తిమ్మారెడ్డిపల్లి జడ్పీహెచ్‌ఎస్ మూడవ స్థానంలో నిలిచినట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో పరిశీలకులుగా కొండపాక బాలికల ఉన్నత పాఠశాలహెచ్‌ఎం విఠల్ నాయక్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

**హుస్నాబాద్, జనవరి 29,ప్రభాతవార్త :**

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లతో పాటు అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో వ్యవసాయ భూములను రియల్టర్లు వెంచర్లుగా తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే పాజావాద్యం వేసేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు.

**CAUTION NOTICE**

General Public is hereby informed that **Smt. Niveditha Deshmukh,** W/o Late Ashok Deshmukh, R/o H.No. 2-5-211, Fateh Darwaza, Pansal Taleem, BIDAR Karnataka -585 401 executed into an Agreement of Sale in favour of my client **Sri G.Venkateswar Rao** son of Sri Subba Rao, Resident of Hussain Nagar Mandal: Nyalkal, Sanga Reddy, TS, in respect of the property ie., Agricultural Land to an extent of Ac.17.13 Guntas, in Survey No.48, situated at Hussaini Nagar, Mandal: Nyalkal, Dist. Sanga Reddy, previously under Medak, bounded on the North by: Nala and Karnataka Border, South by: Land of Sheshar ao: East by: Land of Kamalabai and West by: Nala and then Karnataka Border respectively, and she received substantial amount from my client as advance sale consideration and drag on the same in executing the Regd. Sale Deed in favour of my client by receiving the balance consideration amount, hence my client got issued legal notice to her and is going to take legal steps against her. Hence the General Public are hereby warned and cautioned not to purchase the said property or any part thereof, or deal with the said **Smt.Niveditha Deshmukh** in any manner in respect of above property. Inspite of this Caution Notice, if anybody enters into any Deed or Document or with the said **Smt. Niveditha Deshmukh** in any transaction in respect of above property or any part thereof, he/she/they will be doing so at his/her/their own risk as to all costs and consequences arising therefrom.

**Sd/- MKSS LEGAL ASSOCIATES**
**SIVAIAH LANKE, CH. MALLESH,**
**G. SANTOSH KUMAR, KOUSHIK REDDY**
**ADVOCATES**
Office : 10-1-731/1, West Marredpally, Street No. 10, Secunderabad-500026.
**Ph: 9989692916, 9032307735**
Place : Hyderabad
Date : 29-01-2024



ప్రజావాణిలో ఫిర్యాదు పత్రం అందచేస్తున్న పల్లపు నర్సింలు

## చెరువులు కబ్జా కాకుండా కాపాడాలి

**రామచంద్రాపురం, జనవరి 29, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపాలిటీలో చెరువులు, కుంటలు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన తెల్లాపూర్ సాగునీటి సంఘం మాజీ చైర్మన్ పల్లపు నర్సింలు సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ కొల్లూరు గ్రామం సర్వే నంబర్ 177 ముడిగే చల్కపట్ల విస్తీర్ణం 12 ఎకరాల 21 గుంటలని, కొల్లూరు సర్వే నంబర్ 192లో వరద కాలువకు అనుసంధానంగా ఉందన్నారు. తెల్లాపూర్‌లోని చెలికుంట చెరువు, కుమ్మరి కుంటలను అధికారులు పరిశీలించి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందన విచారం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం స్పందించి చెరువులు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నిధులను వాడుకోవడం లేదనడం సిగ్గుచేటు

**-మాజీ మంత్రి హరీష్‌రావుపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం**



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**పాపన్నపేట, జనవరి 29, ప్రభాతవార్త:** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అభివృద్ధి పనులకై వచ్చిన నిధులను వాడుకోకుండా తిరిగి పంపుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద్‌నాయక్, నాయకులు ప్రశాంత్‌రెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. పాపన్నపేటలో సోమవారం వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సిఎం కెసిఆర్ ఇచ్చిన తప్పుడు ప్రొసీడింగ్స్‌కు ఫైనాన్షియల్ ఆర్డర్ లేదని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్‌డిఎఫ్ నిదుల ప్రొసీడింగ్ రద్దు చేస్తామని అన్నారని వారు గుర్తు చేశారు. వాస్తవం అలా ఉంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా హరీష్‌రావు ఆరోపణలు చేయడం తగదని వారు అన్నారు. పాపన్నపేట, గోపాల్‌పేట్ మండలాలను కలిపే వెంకంపల్లి వంతెన ఎందుకు కాలేదని వారు మాజీ మంత్రిని ప్రశ్నించారు. కామారెడ్డి వైపు పనులు పూర్తిచేసి ఇటువైపు ఎందుకు పూర్తిచేయలేదో చెప్పాలన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మీ సేవా కేంద్రాల చుట్టూ తిప్పిందని, అదే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అధికారులే ధరఖాస్తులు అందించి చేసుకునేలా ప్రజల వద్దకు ప్రజా పాలన తెచ్చిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శెట్టి శ్రీకాంతప్ప, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, నిలటాక్షప్ప, సత్యగౌడ్, కలీం, కుర్తివాడ ఎంపిటిసి సభ్యులు రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఛలో ఖమ్మం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఛలో ఖమ్మం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిపిటిఎఫ్ బాధ్యులు

**మునిపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11, 12వ తేదీలలో ఖమ్మంలో నిర్వహించే విద్యా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ఉపాధ్యాయులు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఖమ్మంలో జరగే ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు మండలంలోని ఉపాధ్యాయులు,ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, విద్యాభిమానులు, విద్యా వేత్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు కమ్రుద్దీన్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు లక్ష్మణ్, గోపాల్, గవర్దన్, బ్రిజేష్, ప్రవీణ్, శ్రీరామ్, శ్రీనివాస్, మంజువాణి, వినయ్, మధురిమ, సంధ్యారాణి, సృజనకుమారి పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**మునిపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సందర్భంగా అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహా చేసిన హామీ మేరకు కంకోల్ నుంచి కప్పాడ్ వరకు 20 కిలోమీటర్ల రోడ్డుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా నిధులను మంజూరు చేయించగా పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. కొనసాగుతున్న పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ సోమవారం పరిశీలించారు. రోడ్డును నాణ్యవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. 20 కిలో మీటర్ల మేర రోడ్డు పనులు కొనసాగుతుండటం పట్ల మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని సతీష్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.

## కంది సెంట్రల్ జైలులో అవగాహన సదస్సు



మాట్లాడుతున్న న్యాయమూర్తి

**సంగారెడ్డి టౌన్/కంది, జనవరి 29, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా న్యాయ సేవాధికిర సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్‌రావు సూచనల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంతరావు సోమవారం కందిలో గల సెంట్రల్ జైలు నందు పాన్ ఇండియా క్యాంపెన్‌లో భాగంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హన్మంతరావు మాట్లాడుతూ జైలులో శిక్షను అనుభవిస్తున్న యువతను పునరిద్ధరించటం గూర్చి, జైలులో నేరం చేసిన రోజు 18 సంవత్సరాలు కంటే తక్కువ వయసు ఉన్న వారు శిక్ష అనుభవిస్తూ ఉంటూ న్యాయసహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జైలు జైలర్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెలు బహూకరణ

**శివ్వంపేట, జనవరి29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి భారతి, వెంకటయ్యల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి సొంత డబ్బులతో అందించిన పుస్తె మెట్టెలను పిల్లుట్ల సర్పంచి పెద్దపులి రవి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి రవి మాట్లాడుతూ తన స్వంత డబ్బులతో ఎన్నో రకాలుగా దైవ కార్యాలు, సేవా కార్యక్రమాలు చేపడుతూనే ఎంతో మంది పేదింటి పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు అందిస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డికి గ్రామస్థుల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు భాసంపల్లి శ్రీధర్‌గౌడ్, వార్డు సభ్యులు గుల్లయ్యగారి సుదర్శన్, ఈరన్ లచ్చయ్య, బాలయ్య, దాసరి నర్సయ్య, దాసరి కృష్ణ, నర్సింలు, లింగం, ప్రశాంత్, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు

### బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్



బాధితులతో కలిసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**ఝరాసంగం, జనవరి 29, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలోని ఎల్గోయి గ్రామానికి చెందిన కొందరికి (నీమ్జ్‌లో భూములు కోల్పోయినవారికి) మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్ల, రేకులషెడ్లు నిర్మించికుంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేయడం, తొలగించడం సరికాదని,అధికారుల అత్యుత్సాహం పనికిరాదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఎల్గోయి గ్రామంలో అధికారులు ఇళ్లను, రేకుల షెడ్లను పోలీసు పహారాలో కూల్చేసిన విషయం పాఠకులకు విధితమే. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బాధితులతో కలసి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఇళ్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు బాధితుల సమక్షంలోనే ఆదేశించినట్లు గుర్తుచేశారు. అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించడం తగదన్నారు. బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందచేసినట్లు, కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో సిడిసి మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఉప సర్పంచ్ సునీత రమేష్, నాయకులు నర్సన్న, సంగమేష్, అశోక్, లాలప్ప, గోపాల్, కయ్యుం, జోగు అంజప్ప, హఫీజ్, ఉప్పరి కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

## వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌ను పరిశీంచిన ఏఆర్ డీఎస్పీ

**వెల్దుర్తి, జనవరి 29 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ బాలస్వామి ఆదేశాల మేరకు వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించడం జరిగిందని ఏఆర్ డీఎస్పీ రంగనాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. అలాగే పోలీసు క్వార్టర్స్‌ను, పోలీస్ స్టేషన్‌లోని సామాగ్రిని పరిశీలించారు. పోలీసు క్వార్టర్స్‌లో నెలకొన్న సమస్యలను స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు తాము ప్రతి నెలా ఒక పోలీస్ స్టేషన్ సందర్శించడం జరుగుతుందని, పోలీస్ స్టేషన్‌లో నెలకొన్నసమస్యలను అధికారులకు తెలుపడం జరుగుతుందన్నారు. వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎలక్ట్రిక్ బిల్లుతో సహా ఏదీ పెండింగ్‌లో లేదని ఆయన అన్నారు. పోలీసు సిబ్బందికి ఇబ్బంది లేకుండా క్వార్టర్స్ పునర్నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కెటిఆర్ వ్యాఖ్యలు అప్రజాస్వామికం

**-మాజీ ఎమ్మెల్సీ, పిసిసి ఉపాధ్యక్షుడు రాములునాయక్**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ, పీసీసీ ఉపాధ్యక్షులు రాములు నాయక్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 29 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని, ప్రజాస్వామ్యం ద్వారా సంక్రమించిన ప్రభుత్వాన్ని కూల్చివేస్తామంటే అంతుచూస్తామని మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులు రాములు నాయక్ హెచ్చరించారు. సోమవారం ఆయన మెదక్ వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడటం దుర్మార్గమన్నారు. గత పదేళ్లుగా అప్రజాస్వామిక పాలనను నడిపించిన ఆ కుటుంబం తిరిగి అలాంటి కుట్రలకే సిద్ధపడుతుదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉన్నారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల తరువాత కేసీఆర్ కుటుంబం తప్ప మరొకరు ఆ పార్టీలో మిగలరని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ హఫీజ్, కాంగ్రెస్ నేత సురేందర్‌గౌడ్, కౌన్సిలర్లు దార లింగం, అవారి శేఖర్, మాజీ కౌన్సిలర్ ఎం. రవి, రమేష్‌గౌడ్, నాయకులు ముజీబ్, మున్నా, ఇస్మాయిల్, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## సంఘటితమే మనందరి బలం : వద్దిరాజు రవిచంద్ర

**శివ్వంపేట/పాపన్నపేట, జనవరి29 ప్రభాతవార్త:** అన్ని రంగాల్లో రాణిస్తూ సమయస్పూర్తితో ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. సంఘటితమే మనందరికీ బలమని, అందరం కలిసి ఐక్యమత్యంతో ముందుకు సాగుదామని రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ఏడుపాయల వనదుర్గా భవానిమాత వద్ద ఎల్‌బీనగర్ మున్నూరు కాపు సంఘం కార్యవర్గం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు ఎంపీ రవిచంద్ర దుర్గామాతను దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.ఎంపీ రవిచంద్రకు ఈవో సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతంపలికి శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిలర్ కన్వీనర్ సర్దార్ పురుషోత్తం ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించగా ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మాజీ మేయర్ రామ్మోహన్, సంఘం ప్రతినిధులు కనకయ్య, అనిల్, జగతపి, రంజిత్, నాగేందర్, ప్రవీణ్, రామారావులు అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ మనమంతా మరింత ఐక్యమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ బట్టి జగపతి, ఆకుల రజిత్, పూస రఘు, తూడు ప్రవీణ్, నాగేందర్, కల్లూరి హనుమంతరావు, ఆవుల రామారావు, దేమ యాదగిరి, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, నార్సింగి ఎంపీపీ సబిత, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు అనంతుల నవీన్, ప్రధాన కార్యదర్శి చక్రం నాగరాజు, కోశాధికారి అక్కనపల్లి వేణుగోపాలన, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలవకవర్గానికి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.



మున్నూరు కాపు సభ్యులతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



కాకతీయనగర్‌కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ పుష్పనగేష్

## కాకతీయనగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, జనవరి 29, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ కాలనీలో సోమవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ అధికారులతో కలిసి పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇది వరకు కాలనీ వాసులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్పొరేటర్‌కు అందచేసి ఉండటంతో ఆ సమస్యలపై కాలనీలో కార్పొరేటర్ ఆరా తీశారు. రోడ్డుపై హైటెన్షన్ విద్యుత్ లైన్ తిరిగి ప్రారంభిస్తే సమస్యలు వస్తాయని, కాలనీలో చివరి ఇంటి వరకు తీవ్రంగా ఇబ్బందులు పడతారని కాలనీ వాసులు వివరించగా గతంలో ఇలాగే చేయడంతో ఇద్దరు తిరిగిరాని లోకాలకు చేరిపోయినట్లు గుర్తు చేశారు. లైన్ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు. సిసి రోడ్డు పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోల్‌శ్రీనివాస్, నరేంద్రబాబు, రమేష్‌బాబు, రమే, సీం మల్లేష్, కుమ్మరి సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి 4వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు

**వెల్దుర్తి, జనవరి 29 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు వెల్దుర్తి పట్టణంలోని రాయారావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ విద్యార్థులు ప్రాక్టికల్ రికార్డులు పూర్తి చేసి పరీక్ష రోజు తప్పనిసరిగా పరీక్షలకు హాజరుకావాలన్నారు. ఈ పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించమన్నారు. హాజరు కాని విద్యార్థులు ఫెయిల్ అవుతారన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు, పర్యావరణ విద్య పరీక్షలు ఫిబ్రవరి 3వ వారంలో ఉంటాయని, కావున రికార్డులు పూర్తి చేసి పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. హాల్‌టెకెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## రేపు సామాజిక తనిఖీ ప్రజాదర్బార్

**చిన్నశంకరంపేట, జనవరి 29, ప్రభాతవార్త:** బుధవారం చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో 13వ విడుత జాతీయ ఉపాధి హామి పనులకుగాను సామాజిక తనిఖీ ప్రజాదర్బార్‌ను ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు ఏపీవో వెంకటసాయి గౌడ్ తెలిపారు. సర్పంచులు,ఎంపీటీసీలు హాజరుకావాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ బుసరెడ్డిపల్లి గ్రామ కమిటీ

**మునిపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:** మండలంలోని బుసరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటిని నియమించారు. గ్రామ కమిటి అధ్యక్షులుగా సర శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ముసపేట మైపాల్, పెద్దపురము మల్లేశం, కార్యదర్శిగా యం నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా యండి శంశోద్దిన్, కోశాధికారిగా పదమటి సంగమేశ్వర్, సభ్యులుగా వెంకటేశం, యం రాములు, పి వసంతి, ఎన్ మాణయ్యలను నియమించారు.

## కబడ్డీ క్రీడాకారునికి సన్మానం

**చిన్నశంకరంపేట, జనవరి 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొర్విపల్లి తండాకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు సందీప్ ఈ నెల 22న ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి అండర్-19 కబడ్డీ పోటిలో తెలంగాణ జట్టులో అతను ఆడి రాష్ట్రం మొదటి బహుమతిని గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సందర్భంగా సోమవారం గ్రామ యువజన సంఘం నాయకులు సందీప్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బాలమల్లు,ఉదయ్, శ్రీను,లాలు,మహిపాల్, అనిల్, స్వామి,రవి తదితరులు పాల్గోన్నారు.



కబడ్డీ క్రిడాకారుడు సందీప్‌ను సత్కరిస్తున్న యువజన సంఘం నాయకులు

# కొనసాగుతున్న దుర్గమ్మ జాతర ఉత్సవాలు

### హాజరైన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



దుర్గమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తదితరులు

**శివ్వంపేట, జనవరి 29 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చొన్నగొట్టిముక్కుల గ్రామంలో సర్పంచి బాలమణి నరేందర్, గ్రామ పంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో మూడు రోజుల నుండి అంగరంగవైభవంగా నిర్వహిస్తున్న దుర్గమ్మ జాతర ఉత్సవాలకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, మాజీఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింతఅభివృద్ధి చేస్తామన్నారు. దుర్గామాత దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. జాతర ఉత్సవాలకు హాజరైన వారిలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, సుహాసినిరెడ్డి, సింగాయిపల్లి గోపి, పులిమామిడి నవీన్‌గుప్తలు అమ్మవారి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముఖ్య అతిథులందరినీ సర్పంచి బాలమణి నరేందర్, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. దుర్గామాత జాతర ఉత్సవాలలో ఎంపీటీసీ సభ్యులు నువ్వుల దశరథ, మాజీసర్పంచి నర్సింగరావు, సర్పంచులు చంద్రకళ శ్రీశైలంయాదవ్, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సత్యంగౌడ్, నారాయణరావు, పాపయ్యాచారి, యాదగిరిరావు, కాంతారావు, వీరస్వామి, ప్రహ్లాద్‌చారి, నజీర్, ఇంతియాజ్, కర్రె భిక్షపతి, లింగం, జాతర నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



గణపతి హోమాలు నిర్వహిస్తున్న భక్తులు

## వైభవంగా వరసిద్ది వినాయకుని జయంత్యోత్సవాలు

**న్యాల్‌కల్, జనవరి 29 ప్రభాతవార్త :** మాఘమాసం కృష్ణపక్షంలో మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోని స్వయంభూ చందన లేపనుడు, శ్రీవరసిద్ధి వినాయక 224వ జయంతి ఉత్సవాలను సోమవారం భక్తిప్రపత్తులతో వైభవంగా నిర్వహించారు. పురోహితులు పునీత్ దీక్షిత్, అనంతశర్మ, నీలేశ్ జ్యోషి, రవి కుల్ కర్ణి, సూజర్ కుల్‌కర్ణి వేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం చందన లేపనం చేసి విశేష అభిషేకం, ముఖ్యదేవత స్థాపన, గణేశ మూలమంత్ర హవనం, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు కొనసాగాయి.ఆలయానికి డిసిసిబి మాజీ చైర్మన్ ఎం.జైపాల్‌రెడ్డి, జహీరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, ప్రముఖ వ్యాపారి అల్లాడి వీరేశం, ఎస్ఐ రాముునాయుడు, సర్పంచ్ మాతం శెట్టి వీరమణి రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ సామల ఉమరాచన్న తదితరులు పునీత్ దీక్షితులు మంత్రాలు వల్లిస్తు పూజలు నిర్వహించి ఆశీర్వచ నాలుచేసి శాలువాలతో సత్కరించారు. భక్తులకు ప్రసాద వితరణ(అన్నదానం) ఏర్పాటు చేశారు.

## భక్తుల పూజలు అందుకున్న చందన లేపనుడు



రేజింతల్ సిద్ది వినాయకుడిని దర్శించుకుంటున్న మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్‌రెడ్డి

**న్యాల్‌కల్, జనవరి 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ సిద్ది వినాయక ఆలయంలో సోమవారం సంకష్టహార చతుర్థి పర్వదిన వేడుకలను భక్తులు భక్తి బావాలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో ఉదయం అర్చకులు మోహన్‌రావు, ప్రకాశ్, వినోద్, వెంకటేశ్వర్ జ్యోషిలు విగ్రహానికి చందన లేపనం చేసి రంగు రంగు పూలలు, గరకతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు 17 మంది దాతల సహకారంతో ప్రసాదం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి ఆలయ కమిటి బాధ్యులు, డిసిసిబి మాజీ చైర్మన్ ఎం.జైపాల్‌రెడ్డి దంపతులు, మల్చల్మా సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి దంపతులు, మాజీ జడ్పీటిసి శివాజీపాటిల్, సొసైటీ మాజీ చైర్మన్ పి మోహన్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌రావుపాటిల్, నాయకులు పురుషోత్తంరెడ్డి, మల్లేష్, నర్సింహులు, కార్తీక్‌రెడ్డి, వేణు, గోవింద్‌రావు, సతీస్ మహరాజ్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాకేత్‌తో చేరుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా జైపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జొన్నపంటను పరిశీలించిన వ్యవసాయాధికారి

**సిర్గాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:** మండలంలోని సంగం గ్రామంలో రైతులు పండిస్తున్న జొన్న పంటను మండల వ్యవసాయాధికారి శశాంక్ సోమవారం పరిశీలించారు. జొన్న పంటకు ముప్వు తెగులు ఆశిస్తే ఆకులపై తెల్లని మచ్చలు ఏర్పడి మొక్క ఎదరకుండా పక్కన పిలకలు వేస్తుందని, ముప్వపీకితే సులభంగా ఊడి వస్తుందన్నారు. తెగులు నివారణకు క్వినోల్ ఫాస్ రెండు మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెన్‌జోలేట్ 0.4 గ్రాములను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కల్హేర్ డిసిఎంఎస్, బిబిపేట్, మద్రి సొసైటీ పరిధిలో ఎరువుల దుకాణాలను పరిశీలిం చారు. యాసంగి సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని సూచిచారు. కార్యక్రమంలో రైతులు గుణదేవ్, బాబునాయక్, సంతోష్ పాల్గొన్నారు.

**సుల్తానాబాద్ గ్రామంలో...**

**సిర్గాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:** మండలంలోని సుల్తానాబాద్ గ్రామంలో యాసంగ వరి పంట సాగు చేసే తీరుపై మండల వ్యవసాయ అధికారి శశాంక్ రైతులకు పలుసూచనలు చేశారు. వరి నాట్లు వేసే ముందు 30 రోజుల నారు పొలంలో నాటుకోవాలన్నారు. ఎకరానికి 30 కిలోల యూరియా, 50 కిలోల డిఏపి, 15 కిలోల ఎంఒపి ఎరువులను అఖరి దుక్కిలో వేసుకోవాల్సి ఉంటుందన్నారు. కాండం తొలుచు పురుగు నివారణకు నారు మడిలో 8వందల గ్రాముల కార్బోఫిరాన్ 3 జి గులికలు, వరినాట్లు వారం రోజుల ముందు భూమిలో వేయాలని శశాంత్ రైతులకు సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**పాపన్నపేట, జనవరి 29, ప్రభాతవార్త:** ఇటీవల మృతి చెందిన నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన పొలబోయిన రామమ్మ కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు ఏడుపాయల శ్రీనివాస్‌గౌడ్ సోమవారం ఆర్థిక సహాయం అందచేశారు. మృతురాలి కుటుంబానికి శ్రీనివాస్‌గౌడ్ రూ. 5 వేలు అందించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు తగిట శేకయ్య, నాయకులు మల్లేశం, తలారి నరసింహులు, బూసనెల్లి మల్లేశం, సాదక్అలీ, మన్నె యాదగిరి, పైతర భూపాల్, మంగలి భూమయ్య, సుదర్శనం, మేదరి యాదగిరి, తలారి నగేష్, పొలబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణీ

**మనూర్, జనవరి 29, ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు బిరేదార్ దత్తు అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచనలమేరకు మండలంలోని మైకోడు గ్రామానికి చెందిన గజ్జడ సాయమ్మకు కళ్యాణలక్ష్మి చెక్కును దత్తు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయడం తధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

సంగారెడ్డి మున్సిపాలిటి,జనవరి 29, ప్రభాతవార్త: ఫిబ్రవరి 12వ తారీఖున జాతీ నూలిపోరుగల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు నూలిపురుగుల నివారణ మాత్రలు విధిగా పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. సోమవారం వైద్య ఆరోగ్య శాఖ, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్బెన్‌డజోల్ మాత్రల పంపిణి కార్యక్రమం విస్తృత స్థాయిలో చేపట్టాలన్నారు. ఫిబ్రవరి 12న మాత్రలు అందుకోలేకపోతే ఫిబ్రవరి 19న అందచేసేలా చరయలు చేపట్టాలని బాధ్యులను ఆదేశించారు. జిల్లాలో19 సంవత్సరాల లోపు పిల్లలు 4లక్షల 5వేల 207 మంది ఉన్నారని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను, రెండు నుంచి మూడు సంవత్సరం పిల్లలకు ఒక మాత్రను నలిపి వేయించాలన్నారు. 3 నుంచి 19 సంవత్సరాలలో పుపిల్లలకు 1 మాత్రను చప్పరించేలా వేయించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గాయత్రిదేవి, డాక్టర్ శశాంక్, డాక్టర్ రాజేశ్వరి, విద్యా, ఎస్సీ ఎస్టీ బీసీ మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు, డిపిఓ సురేష్ మోహన్, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అప్పులబాధతో రైతు ఆత్మహత్య

**జోగిపేట, జనవరి 29, ప్రభాతరవార్త:**
అప్పుల బాధతో ఓ రైతు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన డాకూరు శివారులో సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం... పుల్కల్ మండలం మిన్పూర్ గ్రామానికి చెం దిన చక్రాల గోపాల్(38) వ్యవసాయం నిమిత్తం ట్రాక్టర్, హర్వెస్టర్ కొనుగోలు చేశాడు. అయితే ఆయనకు అప్పులభారం ఎక్కువైంది. ఈ పరిస్థితుల్లో ఆది వారం డీజిల్ తీసుకువస్తానని చెప్పి ఇంట్లోంచి వచ్చాడు. కాగా, సోమవారం ఉదయం డాకూరు శివారులోని రైస్‌మిల్ సమీపంలో ఓ చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుడి భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ తెలిపారు.